
ప్రజాశక్తి

మంగళవారం 6 ఆగస్టు 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





పలు కళాశాలల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-వెంకటాచలంవిక్రమ సింహపురి విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కరరావు ఆకస్మితంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో భాగంగా సంజీవిని డిగ్రీ కాలేజీ, రావూస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్, రావుస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ స్టడీ, జగన్స్ కాలేజీ, కళాశాలల లోని మౌలిక వసతుల పైన, విద్యార్థుల,హాజరు ఉపాధ్యాయుల పనితీరు ఇంటర్నల్ ఎగ్జామ్స్ లను పరిశీలించారు. అక్కడ గుర్తించిన లోపాలను బట్టి అసంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలు సమాజ నిర్మాణం కోసం పనిచేయాలని హితవు చేశారు. అనంతరం తరగతి గదులు, లేబొరేటరీస్, ఇతర వసతుల నాణ్యతను, సిలబస్ అమలు, పరీక్షా విధానం, విద్యా నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ప్రమాణాలు, పనితీరు మెరుగు పరుచుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఉపకులపతి తో పాటు విశ్వవిద్యాలయ డీన్ (కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్) డాక్టర్ ఎం హుస్సేనయ్య, తదితరులున్నారు.



తనిఖీలకు వెళుతున్న దృశ్యం


చిరుద్యోగులపై ప్రభుత్వం కత్తి..!

◆450 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ తొలగింపు
◆గుట్టుచప్పుడు కాకుండా మెమోలు జారీ
◆రూ.2 లక్షలకు పోస్టుల వేలం

నూతన రాష్ట్ర ప్రభుత్వం నీతి, నిజాయితీతో పని చేస్తుందని, గత ప్రభుత్వంలా కాకుండా పారదర్శకంగా ఉంటుందని గొప్పలు చెప్పడం తప్ప, ఆచరణలో దుర్మార్గంగా వ్యవహరిస్తుంది. ప్రస్తుతం చేస్తున్న పనులు కొనసాగాలంటే నగదు ఇవ్వాలని కొందరు, ఉన్న పోస్టులు తొలగించి కొత్త పోస్టులకు మరికొందరు బేరాలు పెడు తున్నారు. తాజా గా ఉపాధి హామీ పనులు పర్య వేక్షిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి కొత్తవారికి ఇవ్వ డానికి తెలుగుతమ్ముళ్లు సిద్ధమ య్యారు. దానికి కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారు. జిల్లా వ్యాపితగా 600 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉండగా, అందులో 450 మందిని తొలగించ చూడ నికి సిద్ధమయ్యారు. చిరు ద్యోగులు మెడ మీద కత్తిపెట్టి ఉంచారా ? వెళతారా ? అంటూ బెదిరింపులకు దిగుతున్నా రనే విమర్శలు వస్తున్నాయి. పరిస్థితి ఇలాగే ఉంటే అన్ని శాఖల్లో ఇలాంటి పరిస్థితి వస్తుందని చిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నూతన రాష్ట్ర ప్రభుత్వ సరికొత్త అవినీతికి తెరలేపింది. ప్రస్తుతం వివిధ పథకాలు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న చిరుద్యోగులపై పడింది. ఇటీవల ఉన్న రేషన్ షాపు కొనసాగాలంటే రూ.3లక్షలు ఇవ్వాలని డీలర్లను బెదిరించిన విషయం తెలిసిందే. తాజాగా డ్వామా ద్వారా అమలు జరుగుతోన్న ఉపాధి హామీ పథకం అమల్లో కీలకంగా వ్యవహరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి, తమకు అనుకూలమైన వ్యక్తులను ఇప్పించుకోవడానికి టిడిపి నేతలు చూస్తున్నారు. గతంలో టిడిపి, కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వంలో వీరు పనిచేశారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను గుర్తించడం, కూలీలను అక్కడకు తీసుకెళ్లి పనిచేయించడం, జాబ్‌కార్డులు ఇప్పించడం, 100 రోజులు ప్రతి కూలీకి పనికల్పించడం వీరి విధులు. అందుకోసం ప్రభుత్వం నెలకు రూ.10 వేలు జీతంగా అందజేస్తుంది. ఏ ప్రభుత్వం ఉన్నా తమ విధులు వారు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 800 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో సుమారు 450 మందిని ఇంటికి పంపడానికి అధికారపార్టీ నేతలు, కొందరు అ ధికారులు సిద్ధమయ్యారనే విమర్శలు వస్తున్నాయి. ఎలాంటి కారణాలు లేకుండా మెమోలు జారీ చేస్తున్నారు. ఒక్క అనంతసాగరం మండలంలోనే 23 మందికి ఒకే రకమైన మెమోలు జారీ చేశారు. గత నెల 31 నుంచి షోకాజ్ నోటీసుల పేరుతో ఎపిడిఓలు జారీ చేస్తున్నారు. అందరికీ ఒకే రకమైన నోటీసులు ఇస్తున్నారు. 1. కూలీలకు అవగాహన కల్పించడం లేదని, వారిని పనులకు రావాలని ప్రోత్సహించడం లేదని, 2. ఫీల్డ్ అసిస్టెంట్ జాబ్ ప్రకారం రిజిస్ట్రేషన్ నిర్వహించడం లేదని, 3.పంచాయతీల్లో పనుల ప్రకారం ఫైల్స్ ఫోటోలు సక్రమంగా లేవని, 4. డి-మస్టర్ సకాలంలో అప్‌లోడ్ చేయడం లేదని, 5 డిమాండ్ ఫారాలు సక్రమంగా నిర్వహించడం లేదని, ఇలా ఎనిమిది అంశాలను జోడించి అందరికీ ఒకే రకమైన నోటీసులు జారీ చేస్తున్నారు. వీరందరినీ తొలగించి టిడిపికి అనుకూలమైన వ్యక్తులను ఇందులో నియమించుకునే కుట్ర సాగుతోంది. ఈ చిరుద్యోగాన్ని నమ్ముకుని పనిచేస్తున్న ఉద్యోగుల కడుపుకొట్టే కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు...



ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు ఇచ్చిన షోకాజ్ నోటీసులు

రూ.2 లక్షలకు అమ్మకాలా..?

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్‌ను తొలగించి కొత్తవారిని పెట్టుకోడానికి రూ.2 లక్షలు డిమాండ్ చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గతంలో ఉద్యోగాలు ఇప్పించి లంచాలు తీసుకునేవారు. ఇప్పుడు ఉన్న ఉద్యోగులు ఉండాలంటే లంచం పేరుతో కొత్తవారికి అధికార టిడిపి నేతలు పనిచేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే 450 మందిని తొలగించి అందులో కొత్తవారికి రూ.10 వేల జీతంతో చేర్చేలా కుటిల ప్రయత్నాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. మా కడుపులు కొట్టవద్దని, చిరుద్యోగులపై ఇలాంటి చర్యలు వద్దని ఫీల్డ్ అసిస్టెంట్స్ ఎంఎల్‌ఎలు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికే ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ నోటీసుల ఇవ్వడం ఆగడం లేదు. ఏం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది.

ఉద్యోగ భద్రత కల్పించాలి
టివిఐ ప్రసాద్
ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు

ఉపాధిహామీ పథకంలో ఎన్నో ఏళ్ల నుంచి పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్స్‌ను తొలగించాలనే ప్రయత్నాలు విరమించుకోవాలి, వారిని అలాగే కొనసాగించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, ఎలాంటి కారణాలు లేకుండా వ్యాపితంగా నోటీసులు జారీ చేస్తున్నారు. చిరుద్యోగులపై ప్రభుత్వం కొందరు నేతలు వ్యవహరించడం సరికాదు. ప్రభుత్వం వెంటనే స్పందించి సరైన నిర్ణయం తీసుకోవాలి



మాట్లాడుతున్న ప్రసన్నలక్ష్మీ

ఫౌండేషన్ సేవలుఅభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు

కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలకు 91 ఫౌండేషన్ సభ్యురాలు తమ్మిరెడ్డి రాధికా రెడ్డి పాఠశాలకు మైక్ సెట్, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ఈ ఓ ప్రసన్న లక్ష్మీ విచ్చేసి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి మాట్లాడుతూ 91 ఫౌండేషన్ సభ్యులు సేవలు ప్రశంసనీయం, అందరికీ స్ఫూర్తి దాయకం. డబ్బు చాలామంది దగ్గర ఉంటుంది సాయం చేసే మనసు ఉండదు, డబ్బు ఉన్న దానికి సార్థకత ఉండదు. తనకు ఉన్న దాంట్లో సాయం చేస్తూ, దానికి సార్థత చేకూరుస్తున్న రాధికా రెడ్డి అభినందనీయులు అని అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం భాస్కర్ రావు మాట్లాడుతూ మాతో చదువుకున్న దానికి, మా ఫ్రెండ్ అయినందుకు నేను ఎంతో సంతోష పడుతున్నాను. ఇట్లాంటివి ఎన్నో కార్యక్రమాలు చేసే దానికి ఆ భగవంతుడు మరింత ఆరోగ్యాన్ని , ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు 91 ఫౌండేషన్ సభ్యులు చంద్ర, సింహా, లక్ష్మీ, రాజ్యలక్ష్మి, శ్రీ లత భారతి,దేవా, శీను, భాస్కర్, కేశవ, పాఠశాల ఉపాధ్యాయులు హరీష్, కిరణ్, వాలంటీర్ రాశి, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు

కదం తొక్కిన చిరుద్యోగులు



నినాదాలు చేస్తున్న చిరుద్యోగులు

అక్రమ తొలగింపులను ఖండించండి

ప్రజాశక్తి-నెల్లూరు

కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా కాకముందే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను వెలుగు విఒఎలను, కొన్నిచోట్ల స్కీం వర్కర్లను తొలగించడానికి నిరసిస్తూ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు విఆర్‌సి సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు తిప్పిరెడ్డి ప్రసాద్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న సిఐటియు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కే అజయ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ కక్షల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను వెలుగు విఒఎలను అక్రమంగా తొలగించి అధికార పార్టీ కార్యకర్తలను ఈ పోస్టుల్లో పెట్టుకోవాలని చూడడం తెలుగుదేశ ప్రభుత్వానికి సబబు కాదని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వీరిని ఎటువంటి కారణాలు లేకుండా తొలగిస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను రెండు లక్షల రూపాయలకు, విఒఎ పోస్టులను లక్ష రూపాయలకు ఈ విధంగా అమ్ముకోవాలని తెలుగుదేశం చూడడం సిగ్గుచేటని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెహనా బేగం ,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు విజయలక్ష్మి ,ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఖాదర్ బాషా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్కీం వర్కర్లకు చిరుద్యోగులకు బాసటగా నిలుస్తామని హామీ ఇచ్చారని చివరికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించడం సమంజసం కాదని తెలిపారు. స్థానిక అధికార పార్టీ నాయకులు చేసే దౌర్జన్యాలకు ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు బాధ్యత వహించాల్సి వస్తుందని కావున వారిని కట్టడి చేసి ఫీల్డ్ అసిస్టెంట్లు, స్కీమ్ వర్కర్లు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె.పెంచల నరసయ్య, విజయలక్ష్మి, అన్వర్, జి నాగేశ్వరరావు, కొండా ప్రసాద్, కె.సురేష్, గోగుల శ్రీనివాసులు, ఎ. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించాలి

ప్రజాశక్తి -నెల్లూరు: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించా లని ఏఎస్ పి సీహెచ్ సౌజన్య ఆదేశించారు. ఎస్‌పి ఆదేశాల మేరకు ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) సిహెచ్. సౌజన్య , అడిషనల్ ఎస్. పి. (క్రైమ్స్) ఏ వి ఆర్ పి బి . ప్రసాద్ , ఉమెన్ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి సాయినాథ్ నిర్వహించారు.ప్రజల సమస్యల వినతులను స్వీకరించారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

అదాని వరల్డ్ స్కూల్లో ఘనంగా భాషా వారోత్సవాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కృష్ణపట్నంలోని అదాని వరల్డ్ స్కూల్లో సోమవారం నుంచి అత్యంత ఘనంగా భాషా వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు వారం రోజులపాటు నిర్వ హించనున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు అదా ని వరల్డ్ స్కూల్, అదాని సైనిక్ స్కూల్ ప్రధానో పాధ్యా యులు సత్యనారాయణ సిరియాల జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. అకాడమిక్ హెడ్ వారోత్సవాల బ్యానర్‌ని ఆవిష్కరించారు. సైనిక్ విద్యార్థులు ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించా రు. అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు ఆంగ్ల భాషలో హిందీలోనూ రోల్ ప్లే నిర్వహించడం జరిగింది. విద్యా ర్థులు తెలుగు , ఆంగ్ల భాషా సంభంధిత నత్యాలు చేసి అలరించారు. విద్యార్థులు త్రిభాషా సూత్రంతో మూడు భాషల్లోను మాతభాష గొప్పదనాన్ని వర్ణిస్తూ మాట్లాడా రు. పాటలుపాడి అలరించారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు మాట్లాడుతూ మాతభాషను మర వొ ద్దు, అన్య భాషలు విడవద్దు. ప్రపంచంలో ఎక్కడకి వెళ్లి న మాట్లాడాలి అంటే భాషపై పట్టు ఉండాలి, అం దుకు మన దేశంలో త్రిభాషా సూత్రా న్ని అమలు చేశారన్నారు. త ద్వారా వి ద్యార్థులు భాషపై పట్టు సాధించి విజయలు సాధిస్తారాన్న ఆశాభావం వ్యక్తం జేశారు. కార్యక్రమంలో పా ల్గొన్న అకాడమిక్ ఇన్‌ఛార్జ్ రాబిన్ మాట్లాడుతూ జాతీయ విద్యావిధా నం -2020 ప్రకారం ప్రతి విద్యార్థి ప్రాంతీయ భాషపై అవగహనతో కూ డిన విద్య అమలు చేయాలన్నారు. పాఠశాలలో ఈ భాషా వారో త్సవాలను నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. ఆంగ్ల , హిందీ, తెలుగు భాషోపాధ్యాయులు నిర్వహించిన కార్యక్రమాలను ప్రశంశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సహోపా ధ్యాయ బృందం వారు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

టిడిపి నిర్లక్ష్యం వల్లే యాష్ పాండ్‌కు గండి

ప్రజాశక్తి-నెల్లూరు

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి, ఆయన కుమారుడు ధనదాహానికి యాష్ పాండ్‌కు గండిపడి రైతుల పొలాలు సర్వనాశనం అయ్యాయని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమిరెడ్డి 2019 ఎన్నికలకు ముందు యాష్ పాండ్ టెండర్లు పిలిపించి, కాంట్రాక్ట్ చేసుకొని, కాంట్రాక్టర్ దగ్గర డబ్బులు దండుకొని రైతుల ప్రయోజనాలను విస్మరించారన్నారు. యాష్ పాండ్ ప్రమాదానికి బూడిద పూడిక తీత పనులకు సోమిరెడ్డి అడ్డంకి సృష్టించడమే కారణమని విమర్శించారు. సోమిరెడ్డి, ఆయన కుమారుడు నెలకు 16 బల్కర్ల ద్వారా ఫ్లై యాష్ అక్రమ రవాణా చేస్తూ, నెలకు 16 లక్షలు గడిస్తున్నాడని ధ్వజమెత్తారు. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు సర్వేపల్లి ప్రజల క్షేమం కోసం, సంచులు తీసుకొని తిరగడం మానుకోవాలని హితవు పలికారు. సోమిరెడ్డికి తల పనిచేయటం లేదని ధ్వజమెత్తారు. యాష్ పాండ్ ఘటనకు సంబంధించి ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భూముల నష్టపోయిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వడంలో కూడా జాప్యం జరుగుతుందని జెన్కో ఎండిలుగా పనిచేసిన వారికి అనేక సార్లు ఈ విషయాన్ని తీసుకుని వెళ్లిన వారి వాటాను మాత్రం విడుదల చేయడం లేదని విమర్శించారు. నష్టపోయిన మత్స్యకారులు, రైతుల పక్షాన నిలబడి తాము రాజీలేని పోరాటం చేస్తామన్నారు.



కేక్ తినిపిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

ఘనంగా స్నేహితుల దినోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరులోని శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాత్రి సందడి సందడిగా స్నేహితుల దినోత్సవ వేడుకలు జరిగాయి. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి చదువుకున్న వారంతా(1990-91, పదవ తరగతి బ్యాచ్) కార్యక్రమం ఏర్పాటు చేసి, ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఎమ్మెల్యే తో కేక్ కట్ చేయించి, ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చదువుకునే రోజుల్లో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఆటపాటలతో సందడి చేశారు. నాగేశ్వరరావు, చిన్ననాటి స్నేహితులను పేరుపేరునా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. బాల్య మిత్రులను ఒకేసారి కలుసుకోవడం, పాత జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకోవడం సంతోషంగా ఉందంటూ మురిసిపోయారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా, మొహమాట పడకుండా తన దగ్గరకు రావొచ్చని, ఖచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తానని మిత్రులకు మాట ఇచ్చారు. ఎమ్మెల్యే స్నేహితులందరూ తమ కుటుంబాలతో కలిసి వచ్చి పరిచయం చేసుకోవడంతోపాటు, చివరిలో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-కందుకూరు

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణసంస్థ , కందుకూరులో 2024-25 సం: వత్సరమునకు గాను మొదటి, రెండవ విడత వివిధ ట్రేడులలో చేరగా మిగిలిన ఖాళీ సీటులకు మూడో విడత (ప్రవేశాలకు ఆన్ లైన్ ద్వారా (వెబ్ సైట్) దరఖాస్తులను ఆహ్వానించడమైనదని ఎం.వి నాగేశ్వర రావు,(ప్రిన్సిపల్(ఎఫ్.ఎ.సి) ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ , కందుకూరు వారు నేడొక ప్రకటనలో తెలియ జేశారు.ఎస్-ఎస్‌సి ఆ పై అర్హత కలిగిన అభ్యర్థులు www. iti.ap.gov.in అనే వెబ్ సైట్ ద్వారా తేది:26.08.2024 సాయంత్రం 6:00 గం:లోపు రిజిస్ట్రేషన్ చేసుకొని అనంతరం అప్లికేషన్ ఫామ్‌ను (ప్రింట్ తీసుకొని భద్రపరుచుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోలేని పక్షంలో తేది: 26.08.2024 సాయంత్రం 3:00 గం.ల లోపు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ , కందుకూరుకు రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించగలరని కోరారు. అనంతరం తేదీ. 27-08-2024 న మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని వచ్చి ధ్రువీకరించుకోవలెను. తేది: 29-08-2024 ఉదయం 10:00 గం.లకు క్రింద పేర్కొన్న ట్రేడులో కౌన్సిలింగ్ జరుగుతుంది. విద్యార్థిని విద్యార్థునులు మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్ రిజిస్ట్రేషన్ కాపీ తీసుకొని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ , కందుకూరు కి హాజరు కాగలరని తెలియజేశారు.

7న రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు

ఈనెల 7వ తేదీ ఒంగోల్ లోని ఎసిఎ భవనంలో మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేయాలని కందుకూరు అద్దంకి నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేయాలని ఈనెల ఏడో తేదీ సాయంత్రం మూడు గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రస్తుతం కందుకూరు నియోజకవర్గం నెల్లూరు జిల్లాలో ఉన్నందున చాలా ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు. అద్దంకి నియోజకవర్గానికి కూడా బాపట్ల వెళ్లాలంటే చాలా దూరమైనందున ప్రకాశం జిల్లాలోని ఈ రెండు నియోజకవర్గాలను కొనసాగే విధంగా కాలయాపన చేయకుండా చర్యలు తీసుకునే విధంగా ఉద్యమానికి సిద్ధం కావాలని కోరారు. మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకునే విధంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

టిపిగూడూరు తహశీల్దార్‌గా పద్మజ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



తోటపల్లిగూడూరు తహశీల్దార్‌గా ఎం. పద్మ జ సోమవారం అధికార బాధ్యతలు చేపట్టారు. గతం లో ఈమె కోవూరు, ఇందుకూరుపేట, కొంతకాలం తోటపల్లిగూడూ రులో తహశీల్దారుగా పనిచేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రా ష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల లో ప ని చేసే వివిధ శాఖల అధికారులు బ దిలీపై ఇతర మండలాలకు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఎన్ని కల అనంతరం అధికారులను కొత్త ప్ర భుత్వం మళ్లీ బదిలీ చేసింది. ఈ క్ర మంలో పద్మజ టీపీగూడూరు తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు. బాధ్యత లు చేపట్టారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

వలేటివారిపాలెం తహశీల్దారుగా అబ్దుల్ అమీద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రకాశం జిల్లా ధర్శి పాడు తహశీల్దారుగా పనిచేస్తూ వలేటివారిపాలెం బదిలీ అయ్యారు. ఈయనకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తానని తెలిపారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించనున్నట్లు చెప్పారు.



మాట్లాడుతున్న రాజా

క్రిమినల్ చట్టాలు రద్దు చేయాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన క్రిమిన ల్ చట్టాలు వెంటనే రద్దు చేయాలని నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జి ల్లా అధ్యక్షులు మారుబోయిన రా జా డిమాండ్ చేశారు. మండలంలోని నరుకూరు సెంటర్ లోని కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మార క సిఐటియు కార్యాల యంలో యూనియన్ అధ్యక్షుడు నాశిన పర శురామయ్య అధ్యక్షతన జనరల్ బా డీ సమావేశం జరిగింది. ఈ జనరల్ సమావేశంలో రాజా, ఇందుకూరుపే ట ఆటో యూనియన్ అధ్యక్షులు ద యాసాగర్ పాల్గొన్నా రు. ఈ సంద ర్భంగా రాజా మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన క్రిమిన ల్ చట్టాలను వెంటనే ర ద్దు చేయాల ని డిమాండ్ చేశారు. ఈ నెల 16,17, 18 తేదీలలో నెల్లూరులో జరుగు రాష్ట్ర కౌ న్సిల్ స మావేశాలు జయప్రదం చేయాలని పిలుపు ని చ్చారు. 16వ తేదీ నర్తకి సెంటర్లో జరుగు బహిరంగ స భకు ప్రతి కార్మికుడు హాజరై ర్యాలీని, బ హిరంగ సభ ను విజయవంతం చే యాలని కోరారు. ఈ సందర్భంగా క రపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ర్యక్రమంలో నరు కూరు సెంటర్ ఆ టో యూనియన్ ట్రెజరర్ శివ, కమి టీ సభ్యులు దయాకర్, మనోహ ర్, భాస్కర్, ఆకుల ర ఘు, గణేష్, పచ్చ చిన్నారావు, భాష కనకయ్య, తదిత రులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఏపీ జింక జెన్కో యాష్ పాండ్ గండిపడి బూడిద నీరు పొలాల్లో, రొయ్యల గుంటల్లో చేరి నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని మాజీ మంత్రి వైసిపి సీనియర్ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం ఆయన వినతి పత్రం అందజేశారు.

సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు



ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి లవన్న ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన అర్జీదారులు తమ తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందజేశారు.ఈ సందర్భంగా డిఆర్‌ఓ లవన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్నటువంటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. నిర్దేశిత సమయంలోగా పరిష్కారానికి కషి చేయాలన్నారు. సరైన పరిష్కారం చూపకుండా అర్జీలను మూసివేయడం తగదన్నారు. అర్జీలను మొక్కుబడిగా కాకుండా సమస్య మూలాల్లోకి వెళ్లి పరిశీలించి తిరిగి ఆయా సమస్యలు పునరావతం కాకుండా ఉండేవిధమైన పరిష్కారానికి కషి చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డి ఆర్ ఓ తో పాటు జడ్పీ సి ఇ ఓ కన్నమనాయుడు, డి ఆర్ డి ఎ పిడి సాంబాశివా రెడ్డి అర్జీలు స్వీకరించారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి -నెల్లూరు



అధికారితో మాట్లాడుతున్న నాయకులు

కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతంలో భారీ సిమెంట్ ట్యాంకర్లు అనధికారికంగా తిరుగుతున్నాయని, ఈ దారి మళ్లించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆ డివిజన్ సిపిఎం శాఖ డిమాండ్ చేసింది. సోమవారం ఆ శాఖ కార్యదర్శి కాయం శ్రీనివాసులు ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసి ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు కృష్ణపట్నం పోర్టు నుంచి జాతీయ రహదారి మీదుగా నిర్ణీత ప్రాంతాలకు పోవాల్సిన ఈ ట్యాంకర్లు నగరంలోని ముత్తుకూరు గేట్ నుంచి చిల్డ్రన్స్ పార్క్ మీదుగా చింతారెడ్డిపాలెం వద్ద జాతీయ రహదారిపైకి వెళ్తున్నారని తెలిపారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా నగరంలో రాకపోకలు సాగిస్తూ నగరంలోని ముత్తుకూరు గేట్ సెంటర్లో ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్నాయన్నారు. ఈ ట్యాంకర్లు సమయం సందర్భం లేకుండా రాకపోకలు సాగించడంతో పాటు అతివేగం కారణంగా తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు.కృష్ణపట్నం నుండి ముత్తుకూరు మీదుగా నెల్లూరుకు వచ్చే క్రమంలో ఈ ట్యాంకర్లు తగిలి చెట్ల కొమ్మలు విరిగి వాహనచోదకులు, పాదచారులపై పడి గాయాలపాలైన సంఘటనలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు.ఈ ట్యాంకర్ కారణంగా జరిగిన ప్రమాదాల్లో ఇప్పటికే కొందరు మృతిచెందారన్నారు. అనేక మంది గాయాలపాలై ఇళ్లకే పరిమితమయ్యారని తెలిపారు. గతంలో ఈ విషయంపై స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు జిల్లా అధికారులను కలిసి ఈ ట్యాంకర్లను నగరంలోకి రానీయకుండా చర్యలు తీసుకోవాలని, కష్ణపట్నం పోర్టు నుండి జాతీయ రహదారిపైనే వెళ్లేలా చర్యలు చేపట్టాలని అనేక విడతలుగా విన్నవించి ఉన్నామన్నారు. సమస్య పరిష్కారం కాలేదన్నారు.ంచే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సిపిఎం 16 వ డివిజన్ శాఖ నాయకులు సుధాకర్, రాజా, సంపూర్ణమ్మ, వెంకటేశ్వర్లు, రాజేష్, శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం

. ప్రజాశక్తి-వలేటివారిపాలెం

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసిడిఎస్ సూపర్వైజర్ రుబీనా తెలిపారు. మండలంలోని పోకూరు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తల్లిపాల ఆవశ్యకతపై గ్రామంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రూబీనా మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదటి ఆహారం అని సూచించారు. కార్యక్రమంలో అంగ న్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అంగ న్వాడి ఆయాలు, ఎఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పలుచోట్ల తహశీల్దార్‌లు బాధ్యతల స్వీకరణ



ప్రజాశక్తి-అనంతసాగరం : అనంతసాగరం మండలం తహశీల్దారుగా సోమవారం వీర వసంతరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యలు కోసం ప్రత్యేకంగా చేస్తానని తెలిపారు. మండలంలోని ప్రజలు సహకరించాలన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ గిరీష్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌ను ఘనంగా సన్మానించారు. గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్, గ్రామ రెవెన్యూ సహాయకులు, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండల తహశీల్దార్‌గా మలిశెట్టి సురేష్‌బాబు సోమవారం బాధ్యతల స్వీకరించారు. ఎన్నికల ముగిసిన అనంతరం సాధారణ బదిలీలో భాగంగా బోగోలు తహశీల్దార్‌గా నిమతులయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మలిశెట్టి సురేష్‌బాబు మాట్లాడుతూ బోగోలు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది సాధనంగా ఆహ్వానం పలికి శాలువా కప్పి పూలమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జూలీబాయ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వాజిద్, సీనియర్ అసిస్టెంట్ విజయ కుమారి, విఆర్‌ఒలు కిరణ్, పార్థసారథి, విఆర్‌ఒలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కొండాపురం : కొండాపురం మండల నూతన తహశీల్దారుగా సుందరమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఆమె గతంలో కొండాపురం మండలంలోని పని చేసి బదిలీపై వెళ్లడంతో తిరిగి మళ్లీ ఇక్కడికి రావడం ఆనందకరంగా ఉందని టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెను టిడిపి నాయకులు యారావ కృష్ణయ్య, అల్లిక మధు, డి రామ్మోహన్, పోన్నేని రమేష్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకతీతంగా పనిచేస్తానని తమ వద్దకు వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరిస్తానన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం నూతన తహశీల్దారుగా నిర్మలానంద బాబా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన బాపట్ల జిల్లా నుంచి ఆయన కోవూరుకు వచ్చారు. బాధ్యతలు చేపట్టి ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

భోజన ప్యాకెట్లు వితరణ



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని ఓ గుప్త దాత సహకారంతో సోమవారం సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో బుడంగుంట గిరిజన కాలనీలో 100 మంది పేదలకు ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేశారు. కార్యక్రమంలో గుప్త దాతలు పాల్గొని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని వారి ఇంట్లో వారికి శాశ్వతంగా దూరమైన పెద్దవారిని స్మరించుకుంటూ పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేసినట్లు తెలిపారు. పేదలకు భోజనం ప్యాకెట్లు ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా గత 12 సంవత్సరాల నుండి దాతల సహకారంతో పేదలకు సేవలందిస్తున్న ఆటో డ్రైవర్ సురేంద్రను అభినందించారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ద్వారా భోజనం ప్యాకెట్లు వితరణ చేసిన గుప్త దాతలకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు ఉన్నామని తెలిపారు.

జనసేన సభ్యత్వ నమోదు



ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని బాడుగపాడు గ్రామంలో సోమవారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదుకు పెద్దఎత్తున మండలంలోని జనసైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దాదాపు 100కు పైగా సభ్యత్వం నమోదయ్యాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన కార్యకర్తలకు వీర మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. మండల అధ్యక్షుడు వెంకట్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.




హెచ్‌ఎంలతో ఎంఇఒ సమీక్ష

ప్రజాశక్తి-సంగం : స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంఇఒలు జానకీరామ్, మల్లయ్య ఎస్‌ఎంసి ఎన్నికలపై సోమవారం మండలంలోని పాఠశాలల హెడ్‌మాస్టర్‌లతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధి విధానాలను వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్‌ఎంసి ఎన్నికలను ప్రతీ పాఠశాలలో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల నిర్వహణ అకడమిక్ క్యాలెండర్‌పై పలు సూచనలు చేశారు. పాఠశాలలో విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పింఛన్ల బదిలీకి అవకాశం



ప్రజాశక్తి-ఉదయగిరి : పింఛన్ల బదిలీకి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు మండల అభివృద్ధి అధికారిణి డి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కొంతమంది పింఛన్‌దారులు ఉపాధి కోసం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి అక్కడే నివసిస్తూ ఉంటున్నారని వారికి ప్రభుత్వం చక్కటి అవకాశాన్ని కల్పించిందన్నారు. అలాంటి వారికి అక్కడే పింఛన్ తీసుకునేందుకు ప్రతినెలా 10 నుంచి 15వ తేదీ లోపల బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అవసరమైన పింఛన్‌దారులు సద్వినియోగం చేసుకోని ప్రతిఒక్కరూ ప్రభుత్వ అందిస్తున్న పెన్షన్‌లను అందుకోవాలని కోరారు.



సామాజిక సేవలకు ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట : సామాజిక కార్యకర్తగా పేరొందిన బీద లక్ష్మానందను సోమవారం సన్మానించారు. బోగోలు మండలంలోని తాళ్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ రక్తదాన చైతన్యకర్త, లైవ్స్ బ్లడ్ వరల్డ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు, బిట్రగుంట గ్రామ సర్వేయర్‌గా పని చేస్తున్న బీద లక్ష్మానంద కావలి డివిజన్ పరిధిలో 2012 నుండి లైవ్స్ బ్లడ్ వరల్డ్ ఆర్గనైజేషన్ సభ్యుడుగా కావలి రెడ్‌క్రాస్ మెంబర్‌గా చేస్తున్న సామాజిక సేవను గుర్తించి శ్రీకాళహస్తి పట్టణంకు చెందిన యువతరం సేవాసమితి వారు 10వ వార్షికోత్సవ సందర్భంగా వసుదైక కుటుంబం అనే వేదికగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన స్వచ్ఛంద సేవకులతో బీద లక్ష్మనందకు శ్రీకాళహస్తి మున్సిపల్ ఛైర్మన్ రమేష్ బాబు చేతుల మీదుగా ఆదివారం రాత్రి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ సామాజిక సేవలో తనకు తోడ్పడిన ప్రతిఒక్క ఆత్మీయ మిత్ర బృందానికి, వాలంటీర్లకు ఈ ఆత్మీయ సన్మానం అంకితమని ఈ ప్రోత్సాహంతో సమాజంపై తన బాధ్యతను పెంచిందన్నారు.

పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు



ఉదయగిరిలో...



కావలిలో...



బిట్రగుంటలో...

ప్రజాశక్తి-ఉదయగిరి

వెంగళరావు నగర్ అప్పసముద్రం సచివాలయం పరిధిలోని దాసరిపల్లి ఎస్‌సి అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ తేజస్విని, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు టి.తులసి బాయి సోమవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ తల్లిపాలు గురించి గర్భిణులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం తల్లిపాలలో ఉండే పోషక విలువల గురించి హెల్త్ డిపార్ట్‌మెంట్ ఎంఎల్‌హెచ్ పి సురేష్, ఎఎన్‌ఎం పద్మావతి, విజయ హెల్త్ అసిస్టెంట్ మన్సూర్‌అలీ పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అప్పసముద్రం, వెంగళరావు నగర్ సచివాలయ అంగన్‌వాడీ సిబ్బంది పి.దుర్గాలక్ష్మి, కె.రజిత, సిహెచ్. వెంగాభవాని, జి.సుప్రజ, ఎమ్‌డి.వాహిద, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సమాజంలో తల్లిపాలు బిడ్డకు అమృతం అని, ముర్రుపాలు బిడ్డలకు ఔషధం అని, బిడ్డలు ఆరోగ్యంగా ఎదుగుతారని లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కావలి జనతాపేటలోని అంగన్‌వాడీ కేంద్రాల సముదాయంలో సోమవారం తల్లిపాల విశిష్టతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన మాలకొండారెడ్డి మాట్లాడుతూ అదనపు ఆహారం తీసుకొని నవమాసాలు మోసి ఆరోగ్య వంతమైన బిడ్డకు జన్మనివ్వాలని పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రిపాలు తాపడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. బొట్లగుంట హరిబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.సునీత, కె.స్వర్ణకుమారి, ఎఎన్‌ఎంలు సుహాసిని, కె.రాజేశ్వరి, గర్భిణులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు పంచాయతీ అరుంధతీయవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.కోటేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు తల్లిపాలు అమృతం లాంటివని, తల్లి ముర్రిపాలు పుట్టిన బిడ్డకు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతాడని, బిడ్డకు ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని తెలిపారు. బిడ్డకు పాలిచ్చే సమయంలో తల్లి మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ప్రభుత్వం ఉచితంగా పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

పంటకోత ప్రయోగంపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

పంట కోత ప్రయోగంపై ఎఎస్‌ఒ బి.సుమ, వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్, ఉద్యాన వ్యవసాయ సహాయకులు అవగాహన కల్పించారు. సోమవారం స్థానిక ఆర్‌బికె కేంద్రంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పిఎం ఎఫ్‌బివై ద్వారా ఇన్సూరెన్స్ పొందే అవకాశం నిర్ణయిస్తారని దాని ద్వారా వచ్చే పంట దిగుబడి వివరాలను దేశవ్యాప్తంగా గణాంకాల్లో తెలియబరుస్తామన్నారు. రాష్ట్రంలో వివిధ పంటల దిగుబడి ఎగుమతులు గురించి వారు వివరించారు. అలాగే ఈ పంటకోత ప్రయోగాన్ని ఏ విధంగా చేయాలని ఎఎస్‌ఒ తెలుపుతూ వివిధ పంటల దిగుమతి విలువలను ఈ ప్రయోగం ద్వారా తెలుసుకోవచ్చని ప్రతిరైతు అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశమే ఈ కార్యక్రమం ముఖ్య సారాంశమన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి



పనులను పరిశీలిస్తున్న ఎంఇఒ

మనబడి - మన భవిష్యత్తు పనులు నాణ్యతగా పూర్తిచేసిన ప్రధానోపాధ్యాయుడు షేక్.జాఫర్ అహ్మద్‌ను ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు అభినందించారు. ఈ సందర్భంగా సోమవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దుర్గంపల్లి పాఠశాలను ఆయన తనిఖీ చేసి విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను, పాఠశాల అన్ని రికార్డులను డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలించి పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలు నైపుణ్యాలు వారి తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నాయని మెనూ ప్రకారం ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం రుచి శుచి చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం మనబడి - మన భవిష్యత్తు పనులను నాణ్యతగా నిర్మించిన ప్రధానోపాధ్యాయులు షేక్.జాఫర్ అహ్మద్‌ను అభినందించారు. ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



పడుగుపాడులో 'శుభ్ కా భోజన్'

ప్రజాశక్తి-కోవూరు

మండల పరిధిలోని పడుగుపాడు ఆర్‌ఎఫ్ రోడ్డు ప్రాథమిక పాఠశాలలో సోమవారం శుభ్ కా దిన్ భోజన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ చెంచులక్ష్మమ్మ పాల్గొని విద్యార్థులకు భోజనం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పడుగుపాడు గ్రామంలోని అన్ని పాఠశాలల్లో దాత, సీనియర్ టిడిపి నాయకులు దారపనేని శ్రీనివాసులునాయుడు భోజనం అందించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్టూడెంటు కిట్లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, అనుభవం, నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు చక్కని బోధన చేస్తున్నారన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు శ్రీనివాసులునాయుడు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాఖీ, నాయబ్, మాదవ్, జనసేన, నాయకులు, హెచ్‌ఎం ప్రసాద్, పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 896 పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా వీటిలో 805పొగాకు బేళ్ళను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 50పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. వీటిలోఎన్ఎస్ 13ఎన్ బి 31, సిఆర్ 06ఉన్నాయని తెలిపారు. అధిక బరువుతో ఉన్న 41పొగాకు బేళ్ళను తిరస్కరించారన్నారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.358 కాగా కనిష్ఠ ధర రూ.205, సగటు ధర రూ.305.54 నమోదైందన్నారు. వేలంలో 17మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారన్నారు.



గవర్నర్‌ను కలిసిన సంచ్ఛంద సంస్థల ప్రతినిధులు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంద సేవాసంస్థల సమాఖ్య సభ్యులు, రాజ్‌భవన్‌లోని ఎపి గవర్నర్ సెక్రెటరీ, డాక్టర్ ఎం.హరి జవహర్లాల్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎపి స్వచ్ఛంద సేవా సంస్థలకు గవర్నర్ సెక్రటరీ మాట్లాడుతూ భూమిని నమ్ముకున్న ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయం వైపు ఆకర్షితులను చేసి ఆదాయాన్ని చూపించాలని పిలుపు నిచ్చారు. స్వచ్ఛంద సేవాసంస్థలు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, అలాగే రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు ప్రోత్సహించేలా, కృషి చేసి యువత, పర్యావరణ పరిరక్షణకు, సేంద్రియ వ్యవసాయం వైపు యువతను పాటుపడేలా చూడాలని కోరారు. రాష్ట్ర స్వచ్ఛంద సేవాసంస్థల సమాఖ్య సెక్రెటరీ అధ్యక్షులు పివి రమణయ్య, రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల సమాఖ్య సెక్రటరీ పి.ప్రకాష్, రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అడ్వైజర్, మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు వెంకట శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రి టిజి భరత్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు



కందుకూరులోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు టి.జి. భరత్ జన్మదిన సందర్భంగా కందుకూరు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు కట్ చేసి మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి రాజా, ఇస్కాల సురేంద్ర, ఇస్కాల మధు, నల్లమల్లి వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ అందజేత



ప్రజాశక్తి-కందుకూరు : గుడ్లూరు మండలం, చేవూరు ఎస్‌సి కాలనీకి చెందిన వాదినాల నాగయ్య అనే వికలాంగునికి సోమవారం ట్రై సైకిల్ డాక్టర్ భవినేని అరుణ (అమెరికా) ట్రై సైకిల్ ఉచితంగా అందజేశారు. కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరులోని టిడిపి కార్యాలయంలో నాగయ్యకు ఇచ్చారు. గుంటూరుకు చెందిన మరోదాత పి.లక్ష్మీ పంపిన నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు బొద్దుకూరి నారాయణరావు, సభ్యులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ



కావలిలో...



బుచ్చిరెడ్డిపాలెంలో..

ప్రజాశక్తి-కావలి

ఇటీవల కేరళలో భారీ వర్షాలు కురిసినందున వాయనాడ్‌లో కొండ చరియలు విరిగి ఇళ్లపై పడడంతో కొంతమంది మరణించడం అలాగే ఆస్తి నష్టంతో పాటు సర్వం కోల్పోయారని వారిని ఆదుకునేందుకు సిపిఎం రాష్ట్ర కమిటీ రెండు రోజులపాటు విరాళాల సేకరణకు పిలుపు ఇచ్చిందని అందులో భాగంగా సిపిఎం పార్టీ సోమవారం కావలిలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ వయనాడ్ విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించి, కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, అంతేకాకుండా మేధావులు, ఉద్యోగులు, ప్రజలు వారిని ఆదుకునేందుకు ఆర్థికసాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.తిరుపాలు, వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, కె.చెన్నయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : కేరళ రాష్ట్రంలో వయనాడ్ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలకు కొండ చర్యలు విరిగిపడి మూడు గ్రామాలు కొట్టుకుపోయిన కుటుంబాల వారిని ఆదుకునేందుకు బుచ్చిరెడ్డిపాళెం సిపిఎం శాఖ ఆధ్వర్యంలో సోమవారం విరాళాల సేకరించారు. పట్టణ ప్రజలు నుండి రూ.10వేలు విరాళాలు వసూలైంది. ఈ విరాళాలను జిల్లా కమిటీ ద్వారా కేరళ వరద బాధితులకు అందజేయనున్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు, షేక్ జానీ భాషా, షేక్ మునీర్ అహ్మద్, పడవల సుబ్రహ్మణ్యం, చల్లకొలుసు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో జరిగిన ప్రమాద వరద బాధితుల సహాయార్థం సోమవారం చిన్న పడుగుపాడు సెంటర్ నుండి కోవూరు ఆంజనేయస్వామి గుడి వరకు సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. కోవూరు ప్రజలు చిరు వ్యాపారస్తులు నుండి రూ.10,015 విరాళాలు సేకరించారు. సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శేషయ్య, నాయకులు చాంద్ బాషా, బుజ్జన్న, రత్నమ్మ, సర్దార్, భాస్కర్, బాబు, సుబ్బారావు, అఫ్రోజ్, సురేష్, రమేష్, కాలేషా, హుసేన్, గోవర్ధన్, బాషా, బాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



జెబి విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కావలి : విజయవాడలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఎన్.సి.సి కేడెట్స్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన ఎన్.సి.సి. కేడెట్స్ కె.కొండబాబు ఫైనల్ ఇయర్, (ఎమ్.ఎస్.సిఎస్) జూనియర్ అండర్ ఆఫీసర్, కె.శ్రీ సాగర్ సెకండ్ ఇయర్ బీకాం కంప్యూటర్స్ సార్జెంట్, వై.రఘువీర సింహ సెకండ్ బీకాం కంప్యూటర్స్ సార్జెంట్ వారికి సరైన శిక్షణను అందించి పరేడ్‌కు ఎంపికయ్యేందుకు దోహదపడిన ఎన్.సి.సి ఆఫీసర్ లెఫ్టినెంట్ జె.ఎస్.కిరణ్ కుమార్‌ను విశ్వోదయ రెక్టార్, కరస్పాండెంట్ డి.వినయ్‌కుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యం నాయుడు, స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి అభినందనలు తెలియజేశారు.

ఎంఎల్‌ఎను కలిసిన ఎటిఒ

ప్రజాశక్తి-కావలి



ఎంఎల్‌ఎకు పూలమొక్కను అందజేస్తున్న దృశ్యం

కావలి అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ రాయపాటి జగ్జీవన్ మర్యాదపూర్వకంగా కావలి ఎంఎల్‌ఎ క్రిష్ణారెడ్డిని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ట్రెజరీకి సంబంధించిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని, ట్రెజరికి వచ్చే ఉద్యోగస్తులు కానీ ముఖ్యంగా పెన్షనర్స్ కానీ ఇబ్బందులపాలు కాకుండా సకాలంలో వారికి రావాల్సిన అన్ని నిధులను త్వరత గతిన చేయాలని ఎటిఒతో అన్నారు. ఎంఎల్‌ఎ కలిసిన వారిలో పట్టణ టిడిపి నాయకులు దిలీప్ కుమార్ రాయపాటి, ఎంఆర్‌పిఎస్ నాయకులు మందా వెంకటేశ్వర్లు, ఒ.సుధాకర్ రావు, రిటైర్డ్ తహశీల్దార్ సిరాజ్‌మొగల్, ట్రెజరీ సిబ్బంది మూర్తి పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎను కలిసిన తహశీల్దార్లు



ప్రజాశక్తి-కావలి : నూతనంగా నియమితులైన కావలి తహశీల్దార్ పి.శ్రావణ్ కుమార్, అల్లూరు తహశీల్దార్ ఎ.లక్ష్మీ నారాయణ ఆదివారం ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి మంచి పేరు తీసుకురావాలని ఎంఎల్‌ఎ కోరారు. కాగా కావలి తహశీల్దారుగా పి.శ్రావణ్ కుమార్ సోమవారం సాయంత్రం మండల రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న అన్ని రెవెన్యూ సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేస్తామన్నారు.

'ఆపద్బాంధవ' ట్రస్ట్‌కు అరుదైన గౌరవం

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణానికి చెందిన ఆపద్బాంధవ సేవా ట్రస్ట్‌కు ఆదివారం శ్రీకాళహస్తిలోని ఎన్‌టిఆర్ పార్క్ దగ్గర షెల్టర్ హోమ్‌లో అరుదైన గౌరవం దక్కింది. శ్రీకాళహస్తిలోని యువతరం సేవాసమితి వారి పదో వార్షికోత్సవం సందర్భంగా 2 తెలుగు రాష్ట్రాల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఆహ్వానించి అభినందించారు. ఈ సందర్భంగా కావలి పట్టణంలో పేదలకు, మతిస్థిమితం లేని వారికి ప్రతిరోజు అన్నదానం చేస్తున్నందుకు గానూ ఆపద్బాంధవ సేవా ట్రస్టును ఎంపిక చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎమ్.రమేష్ బాబు, ఎన్‌హెచ్‌ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్లు, తిరుపతి, యువతరం సేవా సమితి ప్రతినిధులు ఆపద్బాంధవ సేవాట్రస్ట్ దంపతులకి మొమెంటో అందించి దుస్సాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అపద్బాంధవ సేవాట్రస్ట్ ఛైర్మన్ దామ మధుసూదన్ రావు మాట్లాడుతూ యువతరం సేవ సమితి సభ్యులు అందరూ కలిసికట్టుగా ఒక్క తాటిపై నిలబడి రక్తదానం, అన్నదానం, నిరాశ్రయులకు నీడ కల్పించి వారికి సకల సౌకర్యాలు కల్పించి వారికి సేవలు చేయడం అభినందనీయమన్నారు. తాము చేస్తున్న సేవలు గుర్తించి ఆహ్వానించి సత్కరించిన యువకిశోర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

నేడు ఎస్‌ఎంసి కమిటీ ఎన్నికపై సదస్సు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల కేంద్రంలో మంగళవారం ఎస్‌ఎంసి కమిటీ ఎన్నికపై అవగాహన సదస్సు జరుగునున్నట్లు ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోమవారం తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.